**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 15.07.2021

# పారిశ్రామిక, అసంఘటితరంగ కార్మికులకు వేతనాలు పెంచాలి
# తక్షణమే జీవోలు విడుదల చేయాలి

రాష్ట్రంలోని పారిశ్రామిక అసంఘటిత రంగకార్మికుల వేతనాల పెంపునకు అవసరమైన జీవోలు, గెజిట్ తక్షణమే ప్రకటించి లక్షలాది కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. వారు చేస్తున్న పోరాటాలకు మద్దతును, సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది పారిశ్రామిక కార్మికులు ఉన్నారు. వీరికి ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు సవరించి అందుకు అవసరమైన జీవోలు, గేజిట్ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాలు అమలు చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ప్రకటించిన వేతనాలే తప్ప, రాష్ట్రం ఏర్పడిన తర్వాత వేతనాల సవరణ జీవోలు ఇవ్వలేదు. 73 షెడ్యూలులో (విభాగాలు) కనీస వేతనాలు ప్రకటించవలసి ఉండగా యాజమానుల వత్తిడి, వారిసంఘాలైన ఫిక్కి, ఫ్యాప్సి ఇతర యాజమాన్యాలు ప్రభుత్వంతో లాబియింగ్ చేయించి పెంపుదల అడ్డుకుంటున్నట్లు కార్మికులు అరోపిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కనీస వేతనాల జీవో రాకపోవడం బట్టి కార్మికుల ఆరోపణ వాస్తవమేననిపిస్తున్నది. ఉద్యోగులకు రెండు పీఆర్సీలు ప్రకటించిన ప్రభుత్వం వీరిని మాత్రం పట్టించుకోవడం లేదు. కనీస వేతనాలు పెంచినా ప్రభుత్వంపై ఆర్థిక భారం పడదు. కేవలం ఆదేశాలు ఇచ్చి వాటి అమలుకు కార్మిక శాఖ పూనుకుంటే కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, విద్య, వైద్యం ఖర్చులు పెరిగి బ్రతకడం కష్టంగా ఉంది. దీనికి తోడు కరోనా కష్టాలు తోడయ్యాయి. పారిశ్రామిక కార్మికులు తప్పనిసరై అందోళన బాటపడుతున్నారు. ఈ స్థితిలో కార్మికుల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి, యాజమానుల ప్రయోజనం చేకూర్చడం సమంజసం కాదు.

మిగిలిన షెడ్యూలలోని కనీస వేతనాల జీవోలు, దానికి అవసరమైన గెజిట్‌ను కార్మికశాఖ ద్వారా తక్షణమే ప్రకటించి కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరుతున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**